# లోకకథ లోకథ

రచన: శ్రీరంగం శ్రీనివాసరావు

—"అని కథ ముగించాను. మళ్లీ చదువుకుంటే నాకే ఏమిటో వెలితిగా ఉన్నట్లు తోచింది. ఎంత కొట్టుకున్నా ఎందులో ఆ వెలితి వచ్చిందో నిశ్చయం చేసుకోలేకపోయాను. పాత్ర పోషణ లోపించిందా, సంఘటనలకూర్పు చెడిందా, సంభాషణధోరణి తగలడిందా, ఎక్కడదీ వెలితి? ఎవరికైనా చదివి వినిపిస్తే? నాకే నచ్చని కథను మరొకడికి వినిపించడ మెలాగ? ఇంతకూ నేననుకుంటూన్న వెలితి అతనికి కనిపించుతుందో లేదో? ఏదో బాగానే నడిచింది కాబట్టి ఇంకేమార్పు చెయ్యకుండా ఇలాగే ప్రచురణ కిచ్చివేస్తే? అమ్మయ్యో! అసాధ్యం అచ్చులోపడ్డాక మళ్ళీ ఆ కథను చదువుకొనే నైతిక ధైర్యం నాకు ఉంటుందా? లోపం ఉన్నదని తెలిసికూడా దీన్ని పాఠకుల నెత్తిని రుద్దుతానా? ఇది దగా సరుకని ఇంకెవరూ పోల్చుకోలేక పోయినా నాఅంతఃకరణకు తెలియదా? అయితే ఈ రాస్తున్నవాళ్లంతా ఏలోపాలూలేని రాతలే రాస్తున్నారా? ఎంత్రక లీ సరుకు లోకంలో చలామణీ కావడంలేదు! లేక, "ఇందులో ఒకలోపం ఉంది. దాన్ని కనిపెట్టి నాకు చెప్పినవారికి యావజ్జీవితం కృతజ్ఞతాబద్ధుణ్ని, వీలయితే నగదు బహుమానంకూడా ఇస్తాను" అని ప్రకటిస్తేనో? ఎవరు చెప్పుకోగలుగుతారు-అందు [illegible] కళ్ళంది! మూడంటికి తిరిగొచ్చేసరికి ఇలా వుందండి దాని స్థితి! ఇందులో ఏం మాయుందో ఆ భగవంతుడికి తెలియాలి! ప్లీడరుగారూ!" అన్నాడు కృష్ణమూర్తి.

"పోలీసువాళ్ళకి కబురెళ్లింది. ఐదు కబుర్లంపినా పోలీసువారు రాలేదు! వస్తామని మాత్రం కబురంపారన్నాడు కృష్ణమూర్తి. జనం ఇంకా వొచ్చి పడుతూనే వున్నారు.

సాయంత్రం పడింది. ఇంక పోలీసువారి రాక మీద ఆశ వొదులుకొని నలుగురు ప్లీడర్లూ పక్కింటి షావుకారూ ఐదుగురూ పంచాయితీ చేశారు. శవం ఉన్న పొజిషన్ను గురించి వాళ్లకి మీమాంస వొచ్చింది.



లోకీ నాకు నచ్చేటట్టుగా! నాకథలోనే ఉండి నాకు తెలియని లోపాన్ని చెప్పుకోమంటున్నాను. అమాయకులనుకూడా దుర్విమర్శకు రెచ్చగొట్టేపని. ఏదో బాగానే వుందని చదివి ఊరుకున్నవాళ్లకి కూడా మనశ్శాంతిలేకుండాచెయ్యడం ఆ లోపమేదోనేనే వెతుక్కొనిమరమ్మత్తు చేసుకోకూడదూ?

అందుకని కొన్నాళ్ళు ఆగి మళ్ళీ చదువుకున్నాను. వ్రాసినప్పుడు ఏదో లోపం ఉన్నదనుకున్న జ్ఞాపకం బాధించడంవల్ల కాకపోతే నిజంగా అందులో ఏలోపమూ లేదనే చెప్పవచ్చు ననిపించింది. అనగా నలుగురూ, కులాసాగా చదువుకొని ఆనందించదగ్గ కథగా దానికి సాహిత్యపు దిగువమెట్లలో ఒక చిన్నచోటు తప్పకుండా దొరికితీరుతుందని నన్ను నేను బహిరంగంగా అభినందించుకోవడానికి తగ్గ అవకాశాలు ఆకథలో ఉన్నట్లు తోచింది.

అప్పుడు హఠాత్తుగా నాకు బోధపడింది అందులోవున్న వెలితి నలుగురూ చదువుతారు. బాగానే వుంది. ఆనందిస్తారు బాగానేవుంది. కానిఒక గొప్ప కథను చదివినట్లు భావించరు. ఒక నూతన సత్యాన్ని తెలుసుకున్నట్లు సంతసించరు. వాళ్ళని ఉలికిపడి మేలుకొనేటట్లు చెయ్యదు నాకథ.

అన్నికథలూ ఇటువంటి పని సాధిస్తున్నాయా అంటే అది వేరే సంగతి. ఆ కథకులకు అట్టి ఉద్దేశం లేకపోవచ్చును. నేను మాత్రం కథారచనకు ఉపక్రమించే ముందు నా పాఠకులకు ఏవోవో మహోజ్వలానుభవాలు కలిగించాలనుకున్నాను. తీరా కథ పూర్తిచేసిన తర్వాత ఒక శుష్కకంకాళమే మిగిలింది. సంకల్పాన్ని సంతృప్తికరంగా సాధించలేకపోవడమే నాకథలో లోపం.

తర్వాత జరిగిన సంగతి నాకే ఆశ్చర్యం కలిగించింది. నాకథను తీసుకువెళ్ళి ఒక మిత్రునికి చదివి వినిపించాను. అతడెంత సహృదయుడో అంత మొగమాటం లేనిమనిషి. దాచుకోకుండా తన అభిప్రాయాన్ని వెల్లడిస్తాడు కనుకనే అతనికి నా కథ వినిపించాను. అతడేమన్నాడో తెలుసునా?

చెప్పను చెప్పను. నాకథను మాత్రం చింపి పారేశాను. అది నామిత్రునికి నచ్చినందువల్లనా? నచ్చనందువల్లనా? చెప్పను.